దిన పత్రిక
తొలి సమయం
శుక్రవారం । 15 । మే । 2026

## టియుడబ్ల్యూజే ఐజేయు మహాసభలను జయప్రదం చేయండి

### పోస్టర్ ఆవిష్కరించిన మహాసభ కమిటీ సభ్యులు



**కొత్తగూడెం (పోరు న్యూస్)**

కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో ఈ నెల 24న జరగనున్న టియుడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురు వారం పోస్టర్ ఆవిష్కరించారు. మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఐజేయు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దుద్దుకూరి రామా రావు కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న టియుడబ్ల్యూజే ఐజేయు యూనియన్ 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జర్నలిస్ట్ లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యెర్రా ఈశ్వర్, ఎర్పుల సుధాకర్, బాపట్ల మురళి, వెంకట భాస్కర్, షేక్ జానీ, బండ్ల వెంకట్, ఆర్ఎస్ రామానుజం, గుణ సురేష్, దశరద్ రజ్వా, అఫ్జల్ పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన చిన్నారులకు చెప్పులు అందించిన బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ అండ్ బియాండ్ డోనర్





**(పోరు న్యూస్) కొత్తగూడెం, మే 14 :**

బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ అండ్ బియాండ్ డోనర్ సంయుక్త ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమల్ల గ్రామపం చాయతీ పరిధిలోని క్రాంతినగర్, గంగమ్మ కాలనీ, రాజీవ్ నగర్ గ్రామాలకు చెందిన చిన్నారులకు రూ.25 వేల వ్యయం తో చెప్పులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద పిల్లల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా, సురక్షితంగా పాఠశాలకు వెళ్లేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బటర్ఫ్లై చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నీలేష్, ఇండియన్ వాలంటీర్ రూప్లా నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.